www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 22 | నవంబర్ | 2026 | పేజీలు: 08

ప్రజల దరికి ప్రగతి ఫలాలు

కలెక్టర్ చంద్రశేఖర్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని బంగారుగడ్డ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు, నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ..మిగతా 2లో

బాలల బంగారు భవితకు భరోసా

చిన్నారుల చెంతకు కలెక్టర్

విద్య, వినోదానికి పెద్దపీట వేయాలి

త్వరలోనే సొంత భవనంలోకి బాలసదనం

చిన్నారులతో కేక్ కట్ చేసి కానుకలు అందజేసిన కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్, అక్షిత ప్రతినిధి : బాల సదనంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు అన్ని విధాలా అండగా నిలవాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు సూచించారు.చిన్నారుల విద్య, ఆరోగ్యం, మానసిక వికాసం, ఆనందానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. జాతీయ బాలల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం నిర్మల్ ..మిగతా 2లో



బుగ్గారం ప్రగతికి క్షి !

అర్హులందరికీ చేయూత

సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల, అక్షిత బ్యూరో : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు అందజేస్తామని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసిడింగ్ లతో పాటు కల్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు 200 యూనిట్లకు పేదల తరుపున ప్రభుత్వం కరెంట్ బిల్లు చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నా మని మంత్రి తెలిపారు. ఎన్నికల ..మిగతా 2లో



ప్రతి పేదింటికి భద్రతా కవచం!

ఆపదలో ఆర్థిక భరోసా

కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ..మిగతా 2లో





పోరాటాల స్ఫూర్తి.. పండుగ సాయన్న

పేదల పక్షపాతి పండుగ సాయన్న!

ముదిరాజ్‌లతో పాటు అన్ని పేద వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి : పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారి ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ..మిగతా 2లో

బాలల బంగారు భవితకు భరోసా

మొదటి పేజీ తరువాయి...

గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామంలోని బాలసదనాన్ని కలెక్టర్ సందర్శించి చిన్నారులతో కలిసి వేడుకలు నిర్వహించారు. ముందుగా బాలసదనంలోని వివిధ విభాగాలను పరిశీలించి అక్కడ అందుతున్న సౌకర్యాలను సమీక్షించారు. అనంతరం చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి చదువులు, అభిరుచులు, భవిష్యత్తు లక్ష్యాలు, ఎదురవు తున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ చిన్న సమస్య ఎదురైనా సంకోచించకుండా అధికారులకు తెలియజేయాలని భరోసా ఇచ్చారు.

చిన్నారుల భవిష్యత్తుకు ప్రత్యేక ప్రణాళిక

బాలసదనంలోని ప్రతి చిన్నారిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. పిల్లలందరూ క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని, వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆటపాటలు, వినోద కార్యక్రమాలు అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఇతర రాష్ట్రాల్లో విమాన ప్రయాణం ద్వారా సందర్శన అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆదివారాలు, సెలవు రోజుల్లో స్ఫూర్తినిచ్చే, సందేశాత్మక సినిమాలు ప్రదర్శించాలని, వినూత్న కార్యక్రమాలతో చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం పెంపొందించాలని తెలిపారు.

త్వరలో సొంత భవనంలోకి బాలసదనం

బాలసదనంలో ఏ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించిన కలెక్టర్.. చిన్నారులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు త్వరలోనే బాలసదనాన్ని సొంత భవనంలోకి మారుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి కానుకలు అందజేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వినూత్న, అధికారులు మురళి, వైష్ణవి, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల స్ఫూర్తి.. పండుగ సాయన్న



మొదటి పేజీ తరువాయి...

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో పండుగ సాయన్న విగ్రహాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, బిత్తిరి సత్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎన్ని అవరోధాలు ఎదురైనా పేదల పక్షాన నిలిచి పోరాడిన ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండుగ సాయన్న విగ్రహం కేవలం ఒక ప్రతిమ మాత్రమే కాదని, పేదల ఆత్మగౌరవానికి, హక్కుల కోసం సాగిన పోరాటానికి ప్రతీక అని మంత్రి అన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిబా ఫూలే, పండుగ సాయన్న వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలోని పేదల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సమాజం ఎన్నో ఏళ్లుగా చేసిన కృషి, ఎదుర్కొన్న అడ్డంకులు, అవమానాల అనంతరం సాధిస్తున్న పురోగతి అభినందనీయమని జూపల్లి కృష్ణారావు అన్నారు. ముదిరాజ్‌లతో పాటు మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ వర్గీకరణపై వస్తున్న అభ్యర్థనలను న్యాయబద్ధంగా పరిశీలించి, విద్యా, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు మెరుగుపడేలా కృషి చేస్తామని తెలిపారు. చెరువులు, రిజర్వాయర్లపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు చేపల పెంపకంతో పాటు కోల్డ్ స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్ వంటి సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే చేపలకు మెరుగైన ధర లభించడంతో పాటు మత్స్యకారుల ఆదాయం పెరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో మత్స్య రంగ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం పిల్లల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. "మన నిజమైన ఆస్తి మన పిల్లలు.. వారి ఆస్తి చదువు" అని పేర్కొంటూ, అప్పులు చేసి అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. పండుగ సాయన్న ఆశయాలకు అనుగుణంగా పేదల కష్టాల్లో భాగస్వాములై, గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని జూపల్లి కృష్ణారావు పిలుపు నిచ్చారు. ముదిరాజ్ సోదరులకు, మత్స్యకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజల దరికి ప్రగతి ఫలాలు

మొదటి పేజీ తరువాయి...



వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, 1500 ఇండ్లకు డిసెంబర్ 9న భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద 5 లక్షల పరిమితిని 10 లక్షలు చేయడం జరిగిందని, ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రస్తుతం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులని రాష్ట్ర ప్రభుత్వం దురదృష్టితో ఆలోచించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇదివరకే వివిధ రకాల జీవిత బీమా పథకాలు ఉన్నప్పటికీ ఈ పథకం వర్తిస్తుందని, అందువల్ల మిర్యాల గూడ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ పథకం కింద నమోదు కావాలని, ఇందుకు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డులలో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నమోదు కావాలని, 18 నుండి 59 సంవత్సరాల లోపు ఉండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం నమోదు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారికి తర్వాత నమోదు చేయడం జరుగుతుందని, ఈ పథకంలో భాగంగా కుటుంబంలో ఆర్జించే వ్యక్తి మరణిస్తే ప్రభుత్వం 5 లక్షల రూపాయల జీవిత బీమా ఇస్తుందని ,ఈ పథకం కింద నమోదు చేసుకునేందుకు కుటుంబం లో ఆర్జించే వ్యక్తి ఆయి ఉండాలని, అలాగే నామినిని ప్రతిపాదించాలని, కుటుంబంలోని అందరి సమ్మతితో బీమా దారు, నామిని వివరాలు, మొబైల్ ఫోన్ నెంబర్ వివరాల తో గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వార్డులో ఏర్పాటు చేసే కౌంటర్లలో నమోదు చేయించాలని, ఇందుకోసం కౌంటర్ల వద్దకు వస్తే రెండు నిమిషాలలో నమోదును పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు రేషన్ కార్డు ఆధారంగా ముందే వివరాలు కలిగిన ఫామ్స్ ఉంటాయని, దరఖాస్తు చేసుకున్న వారికి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఎలాంటి బీమా ఉన్నప్పటికీ ఈ బీమా వర్తిస్తుందని , ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు అయితే పెన్షన్లు రద్దు కావని, ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఈ పథకం కింద నమోదు చేసుకోవచ్చని, అంతేకాక రేషన్ కార్డు ఆధార్ చిరునామాలలో మార్పులు ఉన్నట్లయితే దరఖాస్తుదారు కోరుకున్న చోటే చిరునామా నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డు లేని వారికి కూడా తర్వాత ఈ పథకం కింద దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ, ఆర్డీవో రమణ రెడ్డి, కౌన్సిలర్లు మాట్లాడారు.మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

బుగ్గారం ప్రగతికి కృషి !

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా ఇచ్చిన హామీలు నాలుగు గ్యారంటీలు అమలు చేశామని మరో రెండు గ్యారెంటీలు అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చేయూత పింఛను అందించి అండగా నిలవాలని ఉద్దేశంతో కొత్త పింఛన్లు మంజూరు చేశారని అన్నారు. బుగ్గారం మండలానికి కొత్తగా 338 చేయూత పింఛన్లు మంజూరు అయినట్లు మంత్రి తెలిపారు. మండలంలో అర్హత ఉన్న వారిని గుర్తించి పింఛన్లు విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. బుగ్గారం మండలానికి 422 ఇందిర ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. మండలంలో అర్హత ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను అందజేస్తామని మంత్రి తెలిపారు. బుగ్గారం మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బుగ్గారం మండల కేంద్రంలో నిర్మించిన పోచమ్మ ఫంక్షన్ హాల్ ని మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు.



కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి పేదింటికి భద్రతా కవచం!

మొదటి పేజీ తరువాయి...

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలకు పథకం ప్రయోజనాలను వివరించారు. బాలానగర్ మండలంలోని అప్పాజిపల్లి, సూరారం, బొడజానంపేట, గౌతాపూర్, నందారం, గుండేడ్, నెరళ్లపల్లి, చెన్నాయిపల్లి తండా, నెలబండ తండా, నంచర్ల తదితర గ్రామ పంచాయతీల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. మహమ్మదాబాద్ మండలం మొకర్లాబాద్, జడ్చర్ల మండలం కొత్త తండా, గండీడ్ మండలం చెన్నాయిపల్లి తండా, మూసాపేట మండలం కోమిరెడ్డిపల్లి గ్రామాల్లోనూ ప్రజలకు పథకంపై అవగాహన కల్పించారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్, ముడా చైర్‌పర్సన్ తదితర ప్రజాప్రతినిధులు తెలుగు, ఉర్దూ భాషల్లో



రూపొందించిన పథకం పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. పట్టణ ప్రజలకు పథకం లక్ష్యాలు, ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ఉపాధి పొందే కుటుంబ సభ్యులకు సంబంధించిన నిబంధనల మేరకు అర్హులైన కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. బీమా పొందే వ్యక్తులు తమ నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, మొబైల్ నంబర్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేదా సంబంధిత గ్రామస్థాయి అధికారులను, పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కార్యాలయాలు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రత్యేక నమోదు కేంద్రాలను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం ప్రకటించే నమోదు తేదీలు, మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. కుటుంబంలో ఆపద సంభవించినప్పుడు ఆర్థిక భరోసా కల్పించి, బాధిత కుటుంబానికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. పథకంపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని, అర్హులైన వారందరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓలు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు, ఎ.ఈ.ఓలు, ఎ.పి.ఓలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్థిక భరోసాతో.... ప్రతి గుండెలో ఆత్మవిశ్వాసం

చేయూత పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: పేదవాడి కళ్లలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అనీ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం లింగాల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పెన్షన్ మంజూరు పత్రాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ: ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోంది.ఈ పింఛన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, మీ కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తున్న భరోసా. మన ప్రాంత అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎంతో కష్టపడుతున్నారు. వారి సహకారంతో మన అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతాం.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయి, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం మీ సేవలో ఉంటానని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో లింగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య, మండల పార్టీ అధ్యక్షులు నారాయణ గౌడ్, ఎంపీడీవో విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు జంబుల శ్రీవాణి, అతినారపు శివకుమార్ , శ్రీశైలం, నిరంజన్, విజయ, మంగమ్మ, పార్వతమ్మ, శేఖర్, జ్ఞానేశ్వర్ రెడ్డి, మంజుల, సుమతమ్మ, తైలి విష్ణు, శంకర్, దేవి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండలరావు, తోపాటు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్లతో మమేకమైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి..



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డితో కలిసి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు శనివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం, జేఎన్ఎస్ మైదానం, పబ్లిక్ గార్డెన్‌లలో వాకర్స్‌తో ఆత్మీయ పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉదయం వాకింగ్‌కు వచ్చిన వారిని కలుసుకుంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వాకర్స్‌తో కలివిడిగా మాట్లాడుతూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

అనంతరం గత మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ, వారి గొంతుకగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి తమ మద్దతు తెలియజేయాలని ఈ సందర్భంగా కోరారు.

పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ

గ్రామ సర్పంచ్ అతినారపు శివకుమార్



నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి: అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం పరిధిలో రాంపూర్ గ్రామంలో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ ల గ్రామ సర్పంచి అతినారపు శివకుమార్ పంపిణీ చేశారు. సందర్భంగా మంజూరైన వారు, మెరుగు రాధా ,బండపల్లి రాధా ,అతినారపు తిరుపతమ్మ ,మైలాగని బజారమ్మ ,గుద్దటి మైసమ్మ ,గుద్దటి సూరమ్మ ,దొండల బల్ చంద్రయ్య ,అతినారపు కృష్ణమ్మా , ద్యారంగుల బాలమ్మ ,సంపంగి ఎల్లమ్మ , మైలాగని మాసయ్య ,పల్లపు అలివేలు , లకు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి పాండు నాయక్, గ్రామస్తులు సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై దాడులు అరికట్టాలి , కార్మికులకు రక్షణ కల్పించాలి

రాష్ట్ర మున్సిపల్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజా గౌడ్



రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో: మున్సిపల్ కార్మికులపై దాడులు అరికట్టాలని, కార్మికులకు రక్షణ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజా గౌడ్ డిమాండ్ చేశారు . నల్గొండ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు జానమ్మపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కమిటీ జేఏసీ చైర్మన్ పులి లక్ష్మయ్య పిలుపు మేరకు సిరిసిల్ల మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు . పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై దాడులు జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎండా, వాన, రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ప్రజలకు సేవలందించే పారిశుద్ధ్య కార్మికులపై దాడులకు పాల్పడటం అమానవీయమని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల శ్రమను గుర్తించి వారికి గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు అధికారులపై ఉందని పేర్కొన్నారు. నల్గొండలో జానమ్మపై జరిగిన దాడికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లి రమేష్ , ప్రభు , నాగరాజు, ప్రేమ్, ఉమర్, రాము, కిరణ్, రంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

బెస్తవార్పేట్‌లో ఇందిరమ్మ జీవిత బీమా నమోదు శిబిరం





నిర్మల్, నవంబర్ 21 అక్షిత ప్రతినిధి : నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు ప్రక్రియ నిర్మల్ పట్టణంలోని బెస్తవార్పేట్‌లో శుక్రవారం ప్రారంభమైంది. 24, 25వ వార్డుల పరిధిలో కౌన్సిలర్లు ఒడిశెల లక్ష్మి, లక్కాకుల హరీష్ ఆధ్వర్యంలో స్థానిక మున్నూరుకాపు సంఘ భవనంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పథకం అర్హతలు, ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై స్థానికులకు అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడికి అందేలా చూడటమే లక్ష్యమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు అధికారి అభిజ్ఞ, శశాంక్, రాములు, నుశ్రాత్ తదితరులు పాల్గొన్నారు...

ప్రతి కుటుంబానికి బీమా భరోసా కల్పించాలి!

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి...

అర్హులందరికీ పథకం అందాలి.. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు...

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా...





నిర్మల్,నవంబర్ 21, అక్షిత ప్రతినిధి : అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించే ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

శనివారం నిర్మల్ పట్టణంలోని గొల్లపేట్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి, ఒక్కో కుటుంబానికి బీమా నమోదు చేసేందుకు పడుతున్న సమయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

నమోదు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా సాగాలని, శిబిరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. స్థానిక అధికారులు శిబిరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, వారి సందేహాలను నివృత్తి చేయాలని పేర్కొన్నారు. నమోదు పూర్తయిన కుటుంబాల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు.

ఈ తనిఖీలో సీపీఓ గంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, స్థానిక కౌన్సిలర్ సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

బాకారం గ్రామంలో పెన్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ

గ్రామ సర్పంచ్ తగిలి విష్ణు



నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి: లింగాల మండలం పరిధిలో బాకారం గ్రామంలో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ లను గ్రామ సర్పంచ్ తగిలి విష్ణు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వితంతువులు, ఒంటరి మహిళలు , దివ్యాంగులకు, పెన్షన్ మంజూరు అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల గురించి ఎంతో సహకరిస్తుందని సూచించారు. కార్యక్రమంలో బాకారం గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో ఘనంగా వింటర్ గాలా ఆనందం, ఆటపాటలు, ఉత్సాహభరిత వేడుకల సమాహారం!



కరీంనగర్ అక్షిత బ్యూరో: అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో "వింటర్ గాలా ఎ డే ఆఫ్ ఫన్, ఫ్రోలిక్ అండ్ ఫెస్టివిటీస్" కార్యక్రమాన్ని చిన్నారులు ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో నిర్వహించినటువంటి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియపరచి మాట్లాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం అందమైన శీతాకాలపు అద్భుత ప్రపంచంలా ముస్తాబై, సృజనాత్మకత, సంతోషం, సందడి, ఉల్లాసభరితమైన కార్యకలాపాలతో కళకళలాడిందని వారు చెప్పారు చిన్నారులు స్నోమ్యాన్ తయారీ, స్నోబాల్ టాస్, రింగ్ టాస్, స్నోఫ్లేక్ ఆర్ట్, శీతాకాలపు ప్రత్యేక ఆటలు, సృజనాత్మక హస్తకళలు, ఉత్సాహభరితమైన నృత్య కార్యక్రమాలు తదితర వినోదాత్మక కార్యకలాపాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని వారు చెప్పారు ఈ వేడుక చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారి శారీరక చలన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి, సామాజిక పరస్పర సంబంధాలను పెంపొందించడానికి, ఆటల ద్వారా ఆనందిస్తూ నేర్చుకునే అనుభూతిని కలిగించడానికి ఎంతగానో దోహదపడిందని వారు తెలిపారు చిన్నారుల చిరునవ్వులు, ఆనందకేరింతలు, మధురమైన జ్ఞాపకాలు, పరస్పర ఐక్యతా భావంతో వింటర్ గాలా వేడుకలు విజయవంతంగా ముగిశాయని వారు చెప్పారు అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో ప్రతి వేడుక ఒక సరికొత్త అభ్యాస అనుభవం ప్రతి ఆనంద క్షణం ఒక వికాసానికి బాటని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు చక్కటి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపి భవిష్యత్తులోనూ ఇదే విజయం పరంపరను కొనసాగించాలని ఆకాంక్షించారు

పేదలకు అండగా సీఎం సహాయ నిధి..

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం..

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరంతరం సేవలందిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

శనివారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సుమారు 120 మంది లబ్ధిదారులకు రూ.65 లక్షల 25 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు ఎవరూ దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, మధ్యవర్తులకు వందలు, ఐదువందలు, వేల రూపాయలు ఇచ్చి మోసపోవద్దని సూచించారు. ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లేదా తమ తమ డివిజన్లలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా దరఖాస్తు చేసుకుంటే, వాటిని స్వయంగా పరిశీలించి హైదరాబాద్‌కు తీసుకెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి మంజూరు చేయించే బాధ్యత తాము తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం, అర్హులకు ప్రభుత్వ సహాయం అందించడం, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడం తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

అంబటిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గ్రామ శివారులో చెక్ డ్యామ్ భూమి పూజ

అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి , అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ శివారులో చెక్ డ్యామ్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలు పెంచడానికి నూతన చెక్ డ్యామ్ నిర్మాణం. దీంతో వందలాది ఎకరాలకు సాగునీరంది, ఏడాదికి రెండు పంటలు పండించుకునే అవకాశం కలుగుతుంది. నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ కార్డుల పంపిణీ. వీటి వల్ల పారదర్శకతతో పాటు ఎక్కడి నుంచైనా సులభంగా రేషన్ తీసుకునే సౌకర్యం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్, సింగిల్ విండో వైర్మన్ హనుమంత్ రెడ్డి ,అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ జనార్ధన్, గ్రామ ఉపసర్పంచ్ మల్లేష్, ఎంపీడీవో విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ రవిశంకర్, జి పి ఓ లు రమేష్, భాస్కర్ ,శివ, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట సభలో అభివృద్ధి ఊసేది?

విమర్శలకే పరిమితమైన సీఎం ప్రసంగం

ప్రజా సమస్యలను విస్మరించారని బీఆర్ఎస్ నేతల ధ్వజం



సంగారెడ్డి అక్షిత బ్యూరో: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటలో నిర్వహించిన బహిరంగ సభ ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా, ప్రతిపక్ష నాయకులపై విమర్శలు గుప్పించేందుకే పరిమితమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో మాటల హోరు తప్ప అభివృద్ధి కార్యాచరణ కనిపించలేదని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత లేదని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ జిల్లా సహకార అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి ఆరోపించారు.

సిద్దిపేటలో ముఖ్యమంత్రి నిర్వహించిన సభపై సంగారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు.

హామీలపై మౌనం.. విమర్శల్లో మాత్రం దూకుడు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే ప్రజలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తారని, తమ ప్రాంతానికి మేలు చేసే ప్రకటనలు చేస్తారని ఆశిస్తారని అన్నారు. కానీ సిద్దిపేట సభలో 26 నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలను సమీకరించి, ప్రభుత్వ ఖర్చుతో పార్టీ సమావేశం నిర్వహించినట్లుగా వ్యవహరించారని విమర్శించారు.

సభలో ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతలను దూషించడానికే ఎక్కువ సమయం కేటాయించారని అన్నారు. ప్రజలకు పరిష్కారాలు చూపాల్సిన ముఖ్యమంత్రి, విమర్శలకే ప్రాధాన్యం ఇవ్వడం విచారకరమన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుండటాన్ని ముఖ్యమంత్రి జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఎదురవుతున్న సవాళ్లతోనే రేవంత్ రెడ్డి తీవ్ర అసహనానికి గురవుతున్నారని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన ముఖ్యమంత్రి, ఢిల్లీ నాయకత్వం ముందు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పనితీరుపై సొంత పార్టీ శాసనసభ్యులే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వంలో కమీషన్ల వ్యవహారాలపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆరోపణలు చేయగా, పాలన సరిగా లేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారని తెలిపారు. సొంత పార్టీ నాయకుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ముఖ్యమంత్రి, వారిపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం కావని చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి మాటతీరు మార్చుకోవాలి

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష, చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. సిద్దిపేట సభలో సిద్దిపేట జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై ఒక్క స్పష్టమైన ప్రకటన కూడా చేయలేదని విమర్శించారు.

గతంలో కేసీఆర్ సభలకు వచ్చినప్పుడు చుట్టుపక్కల ప్రాంతాలకు అభివృద్ధి పనులు, నిధులు మంజూరు చేసేవారని గుర్తుచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి సభలు మాత్రం ప్రతిపక్ష నాయకులపై విమర్శలతోనే సాగుతున్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి భాషను మార్చేలా గవర్నర్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని, వారి గురించి అవమానకరంగా మాట్లాడటం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, మూడేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధికి నష్టం జరిగిందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు.

సంగారెడ్డికి నిధుల కేటాయింపుపై ప్రకటన ఏదీ?

మాజీ జిల్లా సహకార అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డికి ముఖ్యమంత్రి వచ్చి అభివృద్ధి పనులకు నిధులు ప్రకటించకుండా వెళ్లిపోయారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రతి వార్డుకు రూ.8 కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి సభలో ఆ హామీలపై ఎలాంటి ప్రస్తావన చేయలేదని అన్నారు. కనీసం నిధుల కేటాయింపుపై కూడా ప్రకటన చేయకపోవడం ప్రజలను నిరాశకు గురిచేసిందన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన రహదారి పనులు ఇప్పటికీ పూర్తికాలేదని, అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి పోరాటం చేస్తుందని కాసాల బుచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా సహకార అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మనోహర్ గౌడ్, వేణుగోపాలస్వామి, వాడే మల్లేశం, కసిని శ్రీకాంత్, నాయికోటి నవీన్, శ్రవణ్ రెడ్డి, జీవీ శ్రీనివాస్, నందకిషోర్, అంజాద్, అజీమ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి సారించాలి.. పక్కదారి పట్టొద్దు

కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనూ కళాశాలకు పీఎం ఉషా నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తా

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు. విద్యతోనే పేదరికం నుంచి బయటపడి జీవితంలో వెలుగులు నింపుకోవచ్చని, విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలకు ఆస్తిగా మారుతుందని పేర్కొన్నారు.

హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జిజ్ఞాస 2025-26 రాష్ట్రస్థాయి బహుమతుల ప్రదానోత్సవానికి శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ..లి విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని, ప్రతిభ ఎవరి సొత్తు కాదని, పట్టుదలతో కష్టపడితే ప్రతి ఒక్కరూ విజయం సాధించవచ్చని అన్నారు. కళాశాలలో వేలాది మంది విద్యార్థులు నమోదైనప్పటికీ ఇలాంటి కార్యక్రమాలకు మరింత మంది హాజరయ్యేలా ప్రోత్సహించాలని అధ్యాపకులు, కళాశాల యాజమాన్యానికి సూచించారు. విద్యార్థులకు కళాశాల వాతావరణంలో లభించే జ్ఞానం, అనుభవం ఎంతో విలువైనవని పేర్కొన్నారు.

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం, కాకతీయ ప్రభుత్వ కళాశాల సహా ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రతి పార్లమెంట్ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయానికి రూసా నిధులు, పీఎం ఉషా నిధుల మంజూరు అంశాన్ని ప్రస్తావిస్తున్నానని చెప్పారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు, అంచనాలను సిద్ధం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రొఫెసర్ చంద్రమౌళి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు



చౌటుప్పల్ /అక్షిత న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు తెలిపారు. శనివారం చౌటుప్పల్ పురపాలక సంఘం 16వ వార్డులో ఇందిరమ్మ బీమా పథకాన్ని వార్డు కౌన్సిలర్ ప్రారంభించి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇందిరమ్మ బీమా పథకంను ప్రతి ఒక్కరు మీ రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డులో ఉన్న సభ్యుల ఆధార్ కార్డు తీసుక వచ్చి ఇందిరమ్మ బీమా సెంటర్ దగ్గర కంప్యూటర్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ భీమా వలన కుటుంబ యజమానికి దురదృష్టవశత్తు ఎలాంటి ప్రమాదం జరిగిన ఆ కుటుంబం వీధిన పడకుండా

ఆ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకం ఎంతో ఆసరాగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఆ కుటుంబం ఇతరులపై ఆధారపడకుండా తమ జీవనాన్ని గడపటానికి, తన కుటుంబ పిల్లలను చదివించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. కావున వార్డు ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మార్కాల గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి మండలం మార్కాల గ్రామపంచాయతీ పరిధి ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ జీవిత బీమా పథకం సద్వినియోగం చేసుకొని మీ కుటుంబానికి ధీమాగా 5 లక్షల బీమా పథకం కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

డిప్యూటీ సర్పంచ్ ఎండి నిజాముద్దీన్ , గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ ఈ పథకానికి నేటి నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు ఈ బీమా పథకానికి అర్హులని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుటుంబానికి ఆర్థిక భరోసా పొందగలరు ఈ కార్యక్రమంలోజీపీవో శ్రీశైలు,వార్డు సభ్యులు.అదిరాల యదయ్యా పల్స అనురాధ జంగయ్య గౌడ్.డొక్క రజిత మల్లేష్ .బిజినే పల్లి స్వాతి బాలరాజు. అలివేలు జంగమయ్యా ఎండి సికిందర్ పర్వత్ రెడ్డి,అక్షయ విశ్వేశ్వర్. సుమంత రాజశేఖర్.గ్రామ ప్రజలు.యువకులు...రేషన్ డీలర్లు. ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ జెడ్పి హై స్కూల్ అంబటిపల్లి

ద్వితీయ లింగాల జడ్పీ హైస్కూల్



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: లింగాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి మండలం స్థాయి చెకుముకి నిర్వహించారు. డిస్టిక్ కు సెలెక్ట్ అయ్యారు. అందులో మొదటి స్థానం ఇంగ్లీష్ మీడియం లో పీఎం సిరి జెడ్ పి హెచ్ ఎస్ అంబటిపల్లి విద్యార్థులు నిలిచారు, రెండోవ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ లింగాల విద్యార్థులు నిలిచారు. తెలుగు మీడియం లో మొదటి స్థానం జెడ్ పి హెచ్ ఎస్ లింగాల విద్యార్థుల నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 28 తేదీన డిస్టిక్ లెవల్ నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, మండల కన్వీనర్ . నరసింహులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

పోలీస్ జాగృతి కళా బృందం వారిచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కాజీపేట సిఐ శ్యాంసుందర్



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : జాగృతి పోలీస్ కళా బృందం,వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్వేత ఐపీస్,ఆదేశాల మేరకు ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ గాబ్రియల్ హై స్కూల్ లో ఖాజీపేట సిఐ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.,ఈ సందర్భంగా సిఐ శ్యాంసుందర్ మాట్లాడుతు యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, చదువుకునే పిల్లలు సోషల్ మీడియాకి దూరంగ వుండాలని, మొదటిగా చదువుపై దృష్టి పెట్టాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని,మరియు రోడ్డు ప్రమాదాలు,డయల్ 112,షీ టీమ్స్, బాల్య వివాహాలు,ఈవ్ టీజింగ్, ర్యాగింగ్,ఫోక్సో చట్టం హ్యూమన్ ట్రాఫికింగ్, (మానవ అక్రమ రవాణా) భరోసా,మహిళల రక్షణ మరియు చట్టాల గురించి వివరిస్తు,తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని సూచించారు, పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసాయి.

ఈ కార్యక్రమానికి గాబ్రియల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అమలరాజన్ ,అధ్యాపక బృందం,కళా బృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి ,సభ్యులు,హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్,వెంకటేశ్వర్లు,పిసి పూల్ సింగ్, హోమ్ గార్డ్స్ నారాయణ,విక్రమ్ రాజు, స్కూల్ పిల్లలు విద్యార్థిని విద్యార్థులు ఇతరులు, మొత్తం 350 మంది పాల్గొన్నారు.

శుభముహూర్తాల వెల్లువ.. మార్కెట్‌లో పెళ్లిళ్ల సందడి...!

8 నెలల్లో 80కి పైగా ముహూర్తాలు..

వ్యాపార రంగాలకు కొత్త ఊపు.. బంగారం, వస్త్ర, ఫర్నిచర్, క్యాటరింగ్ రంగాల్లో పెరగనున్న గిరాకీ



కరీంనగర్ అక్షిత బ్యూరో: కొన్నాళ్లుగా శుభ ఘడియలు లేక కళ తప్పిన మార్కెట్‌కు మళ్లీ పెళ్లిళ్ల సీజన్ కళ తీసుకొస్తోంది. కార్తీక మాసం ప్రారంభంతో వివాహ వేడుకల సందడి ఒక్కసారిగా పెరగడంతో వ్యాపార రంగాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇన్నాళ్లు నిశ్శబ్దంగా ఉన్న మార్కెట్‌లో ఇప్పుడు కొనుగోళ్లు, ముందస్తు బుకింగ్‌లు, వేడుకల ఏర్పాట్లతో ఆర్థిక సందడి మొదలవుతోంది.ఈ నెల 10 నుంచి కార్తీక మాసం ప్రారంభం కాగా, 12వ తేదీ నుంచే వివాహ ముహూర్తాలు మొదలయ్యాయి. రానున్న ఎనిమిది నెలల కాలంలో 80కి పైగా శుభముహూర్తాలు ఉండటంతో పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, నూతన గృహ నిర్మాణాలకు సంబంధించిన కార్యక్రమాలు పెద్దఎత్తున జరిగే అవకాశముంది. దీంతో ఒక్క వివాహ వేడుక చుట్టూ ఆధారపడిన అనేక వ్యాపారాలు, సేవా రంగాలకు చేతినిండా పని దొరకనుంది.

""పెళ్లి ఒక వేడుక.. ఎన్నో వ్యాపారాలకు జీవనాధారం...!

ఒక పెళ్లి అంటే కేవలం రెండు కుటుంబాల కలయిక మాత్రమే కాదు.. అనేక వ్యాపారాలకు ఆదాయాన్ని అందించే పెద్ద మార్కెట్ కూడా. పెళ్లి బట్టల కొనుగోలు నుంచి బంగారు ఆభరణాలు, ఫంక్షన్ హాళ్ల బుకింగ్, పూల అలంకరణ, ఫొటోగ్రఫీ, వీడియో షూటింగ్, క్యాటరింగ్, డెకరేషన్, బ్యాండ్, వాహనాలు, ఫర్నిచర్ వరకు ఎన్నో రంగాలకు ఉపాధి కల్పిస్తుంది.ప్రస్తుతం సంప్రదాయ వేడుకలకు ఆధునిక హంగులు జోడిస్తూ పెళ్లిళ్లను ఘనంగా నిర్వహించేందుకు కుటుంబాలు ఆసక్తి చూపుతున్నాయి. థీమ్ డెకరేషన్లు, ప్రత్యేక ఫోటో షూట్లు, ఆకర్షణీయమైన వేదికలు, రుచికరమైన విందులు, భారీ అతిథి ఏర్పాట్లు వంటి వాటికి ప్రాధాన్యత పెరుగుతోంది. దీంతో చిన్న వ్యాపారుల నుంచి ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థల వరకు అందరికీ అవకాశాలు విస్తరిస్తున్నాయి.

""బంగారం వస్త్ర దుకాణాలకు కాసుల వర్షం...?

పెళ్లిళ్ల సీజన్‌లో ప్రధానంగా బంగారు ఆభరణాలు, వస్త్ర వ్యాపారాలకు గిరాకీ పెరుగుతుందని వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి. పెళ్లి కొనుగోళ్లలో బంగారం కీలక పాత్ర పోషిస్తుండగా, వధూవరుల దుస్తులు, కుటుంబ సభ్యుల వస్త్రాలు, కానుకల కొనుగోళ్లు వస్త్ర దుకాణాల్లో అమ్మకాలను పెంచనున్నాయి. అదే సమయంలో ఫర్నిచర్, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోనూ గృహప్రవేశాలు, కొత్త కుటుంబాల ఏర్పాటు నేపథ్యంలో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉంది.

""చిరు వ్యాపారులకు సైతం కలిసొచ్చే సీజన్...!

పెద్ద వ్యాపార సంస్థలకే కాకుండా పూల వ్యాపారులు, కిరాణా దుకాణాలు, స్వీట్ షాపులు, టెంట్ హౌస్‌లు, లైటింగ్, మైక్ సర్వీసులు, వంటవారు, క్యాటరింగ్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఫోటోగ్రాఫర్లు వంటి అనేక మందికి పెళ్లిళ్ల సీజన్ ఉపాధి కల్పించనుంది. ఒక్కో వేడుకకు అవసరమయ్యే వస్తువులు, సేవల కొనుగోళ్లు స్థానిక మార్కెట్‌లో డబ్బు చలామణిని పెంచి చిరు వ్యాపారులకు ఊరటనివ్వనున్నాయి.

""మార్కెట్‌కు శుభకాలం.. వ్యాపారులకు అశల కాలం...!

గత కొంతకాలంగా శుభకార్యాలు తగ్గడంతో మందకొడిగా సాగిన వ్యాపారాలకు ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ ఊతమివ్వనుంది. వరుస ముహూర్తాలు ఉండటంతో వ్యాపారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొనుగోలుదారుల రాక పెరిగితే మార్కెట్‌లో లావాదేవీలు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.మొత్తంగా, రానున్న ఎనిమిది నెలలు వివాహ వేడుకలతో పాటు అనుబంధ వ్యాపార రంగాలకు కీలకంగా మారనున్నాయి. ఇంట్లో పెళ్లి సందడి మొదలైతే మార్కెట్‌లోనూ కాసుల సందడి మొదలవుతుంది. శుభముహూర్తాల వెల్లువ.. వ్యాపార రంగానికి శుభ సంకేతంగా మారుతుండటంతో మార్కెట్ వర్గాలు ఈ పెళ్లిళ్ల సీజన్‌పై ఆశలు పెట్టుకున్నాయి.

"పెళ్లి సందడి వ్యాపారానికి పండుగ"

ఒక పెళ్లి అంటే రెండు కుటుంబాల కలయిక, బంధుమిత్రుల సమాగమం, సంప్రదాయాలకు ప్రతీక. కానీ ఆ వేడుక వెనుక ఎన్నో వ్యాపారాలు, వందలాది మంది శ్రమ, అనేక సేవా రంగాల ఉపాధి దాగి ఉంటుంది. పెళ్లి తేదీ ఖరారైనప్పటి నుంచి కొనుగోళ్ల ప్రక్రియ మొదలవుతుంది. పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, ఫర్నిచర్, గృహోపకరణాలు, పెళ్లి పత్రికలు, ఫంక్షన్ హాళ్లు, క్యాటరింగ్, పూల అలంకరణ, లైటింగ్, ఫోటోగ్రఫీ.. ఇలా ఒక్కో విభాగానికి గిరాకీ పెరుగుతూ ఉంటుంది.ఈసారి వరుస ముహూర్తాలు ఉండటంతో వ్యాపారులు ముందుగానే సరుకును సిద్ధం చేసుకుంటున్నారు.

ఉద్యోగానికి రాజీనామా చేసి.. పట్టభద్రుల పక్షాన పోరాటానికి సిద్ధం

ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటు నా ప్రధాన ఎజెండా

పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు, నిరుద్యోగులకు అన్యాయం

మూడేళ్లయినా కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్, పీఆర్సీ ఊసే లేదు

గెలిపిస్తే మండలిలో మీ గొంతుకనవుతా : ఎరుకల శ్రీనివాస్ గౌడ్



ఖమ్మం/అక్షిత బ్యూరో : నీళ్లు నిధులు నియామకాల నినాదంతో సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్లపాటు గడీల పాలన సాగిందని ఉద్యమకారులకు నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఖమ్మం-వరంగల్- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వాలంటరీ రిటైర్డ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు జీవితాలు పణంగా పెట్టి పోరాడిన వారికి ఏమీ ఒరగలేదనే బాధతోనే తన ఉన్నతోద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగినట్లు ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్న ఖమ్మం జిల్లా స్వరాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై వెనుకబడిపోయిందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 80 శాతం ఆదివాసీ గిరిజన విద్యార్థులు ఉన్నప్పటికీ వారి ఉన్నత విద్య కోసం కనీసం ఒక్క యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సకల జనులను గత పాలకులు మోసం చేశారని బయ్యారం ఉక్కు పరిశ్రమను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు దండుకున్న నాయకులు గెలిచాక ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు.

ఉద్యోగుల సమస్యలు జాబ్ క్యాలెండర్‌పై పోరాటం

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించడం లేదని పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మొత్తం ఉద్యోగుల్లో సగం మందికి పైగా ఔట్‌సోర్సింగ్ విధానంలోనే పనిచేస్తున్నారని వారికి వచ్చే అరకొర వేతనాల్లోనూ దళారులు కమిషన్లు దండుకోవడం దారుణమన్నారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి మనస్ఫూర్తిగా తనకు ఓటేసి గెలిపిస్తే శాసనమండలిలో వారి పక్షాన పోరాడే బలమైన గొంతుకనవుతానని ఆయన హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం నమోదు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలి

అచ్చంపేట పట్టణంలోని నమోదు కేంద్రాన్ని పరిశీలించిన

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా నమోదు ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పథకం నమోదు సందర్భంగా లబ్ధిదారుల నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా సేకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

శనివారం సాయంత్రం అచ్చంపేట పట్టణంలోని 4, 5వ వార్డుల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం తదితర అధికారులతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా నమోదు కేంద్రంలో పథకానికి సంబంధించి చేపడుతున్న నమోదు ప్రక్రియను కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారుల నుంచి సేకరిస్తున్న దరఖాస్తులు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ వివరాలు, ఇతర సమాచారాన్ని పరిశీలించారు. అలాగే సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానం, నమోదు ప్రక్రియలో అనుసరిస్తున్న మార్గదర్శకాలు, ఇప్పటివరకు పూర్తయిన నమోదు వివరాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

లబ్ధిదారులు సమర్పించే పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాలకు, ధ్రువీకరణ పత్రాల్లోని సమాచారానికి మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసే సమయంలో పేర్లు, చిరునామాలు, కుటుంబ సంబంధిత సమాచారం తదితర అంశాల్లో ఎలాంటి తప్పులు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

నమోదు కేంద్రానికి వచ్చే లబ్ధిదారులకు కల్పించిన సౌకర్యాలపై కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు.

ప్రజలు నమోదు కోసం వేచి ఉండే సమయంలో వారికి కల్పించిన వసతులు, తాగునీటి సౌకర్యం, కూర్చునేందుకు ఏర్పాటు చేసిన ఏర్పాట్లు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నమోదు కేంద్రానికి వచ్చే మహిళలు, వృద్ధులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడకుండా నమోదు ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించాలని, కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం లక్ష్యాలకు అనుగుణంగా అర్హులైన కుటుంబాల వివరాలను సక్రమంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని, వాటి ప్రకారం నమోదు ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.

నమోదు కేంద్రాల్లో నిర్వహించే నమోదు కార్యక్రమం పకడ్బందీగా ఉండాలని, అర్హులైన లబ్ధిదారుల వివరాలు నమోదు కాకుండా మిగిలిపోకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ప్రజలకు పథకంపై అవగాహన కల్పిస్తూ, నమోదు చేసుకునేందుకు అవసరమైన వివరాలు, సమర్పించాల్సిన పత్రాల గురించి స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.

నమోదు ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అధికారులకు స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలన నుంచి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశను జాగ్రత్తగా నిర్వహిస్తూ, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళి , తాసిల్దార్ సైదులు సంబంధిత శాఖల అధికారులు, నమోదు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకలి తీర్చడమే లక్ష్యం!

షాద్‌నగర్ ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇబ్రహీం

పది రూపాయలకే కడుపునిండా భోజనం..

రూ.50 వేల విలువైన సోనా మసూరి బియ్యం అందజేసిన సయ్యద్ ఇబ్రహీం

షాద్‌నగర్‌లో రూ.10 భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన సయ్యద్ ఇబ్రహీం



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదనే భావనతో షాద్‌నగర్ పట్టణంలో పది రూపాయలకే కడుపునిండా భోజనం అందించే కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. షాద్ నగర్ ప్రముఖ రియల్టర్, వ్యాపారవేత్త సయ్యద్ ఇబ్రహీం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలు, నిరుపేదలు, కూలీలు, చిరు వ్యాపారులు, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే సామాన్య ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో నిర్వాహకులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో పది రూపాయలకే భోజనం అందించడం ఎంతోమందికి ఊరటనిచ్చే విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి తన వంతు సహకారంగా సయ్యద్ ఇబ్రహీం రూ.50 వేల విలువైన సోనా మసూరి బియ్యాన్ని నిర్వాహకులకు అందజేశారు. సమాజంలో సంపాదించిన దానిలో కొంత భాగాన్ని తిరిగి సమాజానికి ఉపయోగపడేలా ఖర్చు చేయాలనే సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. భారతీయ సంస్కృతిలో అన్నదానానికి విశిష్టమైన స్థానం ఉందని, ఆకలితో ఉన్న వ్యక్తికి అన్నం పెట్టడం ద్వారా కేవలం ఆకలిని తీర్చడమే కాకుండా ఆప్యాయత, మానవత్వం, సేవాభావాన్ని పంచినట్లవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కులమతాలు, పేదధనిక తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికీ అన్నం అందించడం అన్నదానం గొప్పతనమని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా స్థోమత ఉన్నవారు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తే మరింతమంది పేదల ఆకలి తీర్చవచ్చని అభిప్రాయపడ్డారు. ఆకలితో ఎవరూ ఇబ్బంది పడకూడదనే సంకల్పంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బద్య, శ్రీశైలం గౌడ్, గణేష్ కుమార్, పాతూరి బ్రహ్మయ్య, క్రాంతి కుమార్, రాజేందర్, సందిగామ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

ఇందిరమ్మ జీవిత బీమా ప్రతి కుటుంబానికి భరోసా : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం, అక్షిత న్యూస్: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి భరోసానిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో నడిగూడెం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పందిరి వెంకటరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం కరపత్రాలను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అండగా ఉండాలని, భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ జీవిత బీమా పథకంను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని.

తెలిపారు.బీమా కొరకు ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్ మాజీ సర్పంచులు చిల్లం చర్ల సత్యనారాయణ గడ్డం మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జూలూరు వీరాచారి, ఉపాధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుంజా తిరుమలేష్,వార్డు సభ్యులు దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్,షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి విజయ్, గుండు గోపి,షేక్ మౌలానా, జలాలుద్దీన్,గుంజా శ్రీకాంత్, వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాయి గ్రామర్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



చిలుకూరు, సపంబర్ 21(అక్షిత న్యూస్): చిలుకూరు మండల కేంద్రంలోని సాయి గ్రామర్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల వేషధారణలో బాధ్యతలు స్వీకరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేగా నేహా, ఆర్జేడీగా ఉజ్వల, డీఈఓగా వేదశ్రీ, ఎంఈఓగా యశ్వంత్, ప్రధానోపాధ్యాయురాలిగా యశ్విత వ్యవహరించి ఒకరోజు పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రతిరోజూ తాము చేసే అల్లరిని భరిస్తూ, తమకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించడం ఉపాధ్యాయులకు ఎంతో కష్టమైన విషయమని ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్నామని తెలిపారు. ఇకపై క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు తమను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పుతూ అభివృద్ధి పథంలో నడిపించడం తమ అదృష్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గవిని ఆంజనేయులు, ఉపాధ్యాయులు దీప్తి, ఉమా, లావణ్య, ఇందిర, ఇందు, త్రివేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత మహిళకు న్యాయం చేయాలి

నిందితున్ని కఠినంగా శిక్షించాలిలిమున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్



వరంగల్, అక్షిత బ్యూరో: నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్లో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికురాలు దళిత మహిళ చందుపట్ల రమణమ్మ పై బాలకృష్ణ అనే వ్యక్తి తన సొంత ఇంటి యొక్క నిర్మాణం జరుగుతున్న మట్టిని తీసుకుపోలేదని ఆ మహిళ కార్మికురాలు పై కర్రతో కాళ్లపై తీవ్రంగా కొట్టడం జరిగిందనీ ఈ దాడికి కారణమైన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ దాడికి నిరసనగా రాష్ట్ర సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ లు తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేయాలనే పిలుపులో భాగంగా శనివారం వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీఐటీయూ నాయకులు టి. ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి,జన్ను ప్రకాష్, బరుపట్ల మహేష్, మున్నంగి రఘు, రొంటాలకోటి, ఆర్ సాంబయ్య,తిప్పారపు సునీల్,జలగం కుమారస్వామి, యాస బాబు, రెంటాల బిక్షపతి, పడాల రామ్మూర్తి, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ మండల కేంద్రంలో ‘చెకుముకి పోటీలు

వెల్దండ ఎస్సై యుగంధర్ రెడ్డి



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రం మోడల్ స్కూల్ లో నిర్వహించిన ‘చెకుముకి’ మండల స్థాయి 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 3 రెసిడెన్షియల్ పాఠశాలలు. 2 ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనడం జరిగింది ఈ పోటీలలో జెడ్ పి హెచ్ ఎస్ కోట్ర తెలంగాణ మోడల్ స్కూల్ టి జి ఎం ఎస్ వెల్దండ , చైతన్య హైస్కూల్ రాఘయిపల్లి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు (మెమొంటలు, పుస్తకాల) ను గీతాంజలి క్లినిక్ (గీత మెడ్స్ఫోల్ స్పోర్ ప్రొప్రైటర్ హరినాథ్ గౌడ్ స్పాన్సర్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రతినిధులు పల్లె, శ్రీనివాసులు, రాజేందర్ రెడ్డి మండల విద్యాధికారి రాంరెడ్డి, జి ఎం ఎస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, వెల్దండ మండల ఎస్సై శ్రీ . యుగంధర్ రెడ్డి , వివిధ పాఠశాలల ఉపాధ్యాయు బృందం పాల్గొన్నారు .

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం.కలెక్టర్,ఎమ్మెల్యే



వరంగల్, అక్షిత బ్యూరో: ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు.

కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తికి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా జీవిత బీమా ద్వారా భద్రత కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వివరించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిపివో కల్పన , జడ్పీ సీఈవో వసంత ఆర్డీవో ఉమారాణి , ఎంపీడీవో శ్రీనివాస్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిన్నారి అన్విత్ తొలి జన్మదిన వేడుకలు

కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, గ్రామ సర్పంచులు, తాండూరు పట్టణ ప్రముఖుల సమక్షంలో వైభవంగా వేడుకలు..



తాండూరు అక్షిత ప్రతినిధి: తాండూరు ఎల్మకన్నె గ్రామ సర్పంచ్ బేగరి నరేష్ ఆధ్వర్యంలో ఆయన సోదరుడి కుమారుడు చిన్నారి అన్విత్ మొదటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాండూరు పట్టణంలోని చెంగేస్పూర్ రోడ్డులో ఉన్న మెజెస్టిక్ గార్డెన్‌లో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పండుగ వాతా వరణాన్ని తలపించేలా కుటుంబ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.

బేగరి స్వర్ణలత, బేగరి నగేష్ దంపతుల ఏకైక కుమారుడైన చిన్నారి అన్విత్ తొలి జన్మ దినాన్ని పురస్కరించుకొని, కుటుంబ సభ్యులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల సర్పంచులు, తాండూరు పట్టణానికి చెందిన రాజకీయ, సామాజిక ప్రముఖులు, నాయకులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారి అన్విత్‌కు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదిస్తూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, ఆకాంక్షించారు. చిన్నారి అన్విత్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పలువురు పెద్దలు మనస్ఫూర్తిగా ఆశీర్వ దించారు.

ఆత్మీయులు, ఆప్తులు, స్నేహితులు, ప్రజాప్రతినిధుల రాకతో మెజెస్టిక్ గార్డెన్‌లో సందడి నెలకొంది. అందరి సమక్షంలో కేక్ కట్ చేసి చిన్నారి తొలి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బేగరి కుటుంబ సభ్యులు అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికి, వారి రాకతో వేడుకలు మరింత ప్రత్యేకంగా మారాయని, ఆనందం వ్యక్తం చేశారు.

చిన్నారి అన్విత్ తొలి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభి లాషుల సమక్షంలో మరపురాని మధుర జ్ఞాపకంగా నిలిచాయి.

రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

పేద కుటుంబాలకు ప్రభుత్వం భరోసా..
మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వైస్ చైర్మన్ మల్లేశ్వరి



కోదాడ అక్షిత ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి పేద ప్రజల కుటుంబాలకు అండగా నిలుస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ ఎడమ కాల్వ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు శనివారం స్థానిక 11 వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ ఏర్పాటుచేసిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి వారు

మాట్లాడుతూ, కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో ,అలాంటి పరిస్థితుల్లో పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమల చేశారని, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. పట్టణంలో ప్రతి గ్రామంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం అందించిన అనంతరం అర్హులైన కుటుంబాల నుంచి బీమా నమోదు ప్రక్రియ చేపడతారని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ సభ్యుల్లో ఒకరిని నామినీగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి